క్లుప్తంగా

నేడు, రేపు పత్రీజీ మహిళా సదస్సు

శ్రీకాళహస్తి: పట్టణంలోని రోటరీక్లబ్‌లో శ్రీకాళహస్తి పిరమిడ్ స్పిరుచువల్ సొసైటీ మూమెంట్స్ ఆధ్వర్యంలో ఈనెల 5, 6వ తేదీల్లో పత్రీజీ మహిళా చైతన్యం సదస్సు జరుగుతుందని మాస్టర్లు శివాజీ, గురుస్వామినాయుడు, శివ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో మాస్టర్లు మాట్లాడుతూ మహిళా చైతన్యం, శాకాహారం, ధ్యానం ఆవశ్యకతలపై బ్రహ్మర్షి పితామహ పత్రీజీ 18 ఆదర్శ సూత్రాలను ఉపదేశించారనిచెప్పారు. వీటిపై వక్తలు అవగాహన కల్పిస్తారన్నారు. పట్టణ ప్రజలు హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక


వాణి

పిచ్చాటూరు: మండలంలోని రజానగరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎన్.వాణి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎస్.వాసు తెలిపారు. 10వ తరగతిలో 558 మార్కులు సాధించిన వాణి ద్వితీయ కౌన్సెలింగ్‌లో సీటు సంపాదించినట్లు వెల్లడించారు.

నారాయణవనం


మేఘల

నారాయణవనం: ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు తమ పాఠశాల విద్యార్థిని ఎంఎస్ మేఘల ఎంపికై నట్లు బాలికల హైస్కూల్ హెచ్‌ఎం శశికళ తెలిపారు. ఇదివరకే మండలం నుంచి ఇడుపులపాయ క్యాంపస్ నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. బాలికల పాఠశాల నుంచి మేఘల, దీపిక ట్రిపుల్ ఐటిలో సీట్లను సాధించారని ఆమె తెలిపారు.

3 కేజీల రాగులు ఉచిత పంపిణీ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని 28 చౌక దుకాణాల ద్వారా ఎండీయూ ఆపరేటర్ల బియ్యం కార్డు దారులందరికీ రాగులను పంపిణీ చేస్తున్నట్టు తహసీల్దారు భార్గవి తెలిపారు. ప్రతి రేషన్ కార్డుకు కేజీ నుంచి మూడు కేజీల వరకు ఉచితంగా బియ్యం స్థానంలో పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లకు ర్యాక్‌ల వితరణ


ఇరుగుళం కార్యక్రమంలో శ్రీరామ్ రాయణ

సత్యవేడు: రాక్ వర్త్ కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో మూడు ప్రభుత్వ పాఠశాలలకు రూ. 1.5 లక్షలు విలువ చేసే 25 పెడస్టల్ క్యాబినెట్స్(ఆఫీస్ డాక్యుమెంట్లు భద్రపరిచే ర్యాక్‌లు) వితరణగా అందజేసింది. శుక్రవారం ఇరుగుళం జెడ్పీ హైస్కూల్‌కు 11, మాధపాళెం హైస్కూల్‌కు 11, చెరివి ప్రాథమిక పాఠశాలకు 5 ర్యాకులను రాక్‌వర్త్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ రాయణ, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్(ఆపరేషన్) రమేష్ కుమార్ కలసి ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.

రసాయనిక ఎరువులు తగ్గించాలి

ఏర్పేడు: వరిలో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ భారతి అన్నారు. శుక్రవారం ఎండీపుత్తూరులో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో పొలంబడి జరిగింది. ఆమె మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వాడకంతో భూసారాన్ని పెంచవచ్చన్నారు. తెగుళ్ల మోతాదును బట్టి పురుగు మందులను పిచికారీ చేయాలని పేర్కొన్నారు.

ఘనంగా గోపూజ

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): తొట్టంబేడు మండలం చోడవరం అరుంధతివాడ శ్రీరామమందిరం వద్ద శ్రావణమాసం అధిక శుక్రవారం సందర్భంగా హిందూ ప్రచార మండలి జిల్లా సభ్యుడు పోతుల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గోపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం టీటీడీ శ్రీపద్మావతి అమ్మ వారి ఆలయం నుంచి పంపిన మాంగల్య దారాలు, కంకణాలు, గోవిందనామాల పుస్తకాల ను అందజేశారు. ఈపూజల్లో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురంలో శుక్రవారం విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. తిరుపతి-శ్రీకాళహస్తి ప్రధాన రహదారి నుంచి పాతవీరాపురం గ్రామం వరకు సుమారు మూడు కిలోమీటర్ల ఆర్అండ్‌బీ రోడ్డు ఉంది. వీధి లైట్లు లేవు. ఇటీవల సర్పంచ్ మంజుల, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి గ్రామస్తులతో కలిసి గున్నేరి కిషోర్‌రెడ్డి ద్వారా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి విన్నవించారు. ఎమ్మెల్యే ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడి 42 విద్యుత్ స్తంభాలను మంజూరు చేయించారు. శుక్రవారం విద్యుత్ అధికారులతో కలసి వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్ దగ్గరుండి విద్యుత్‌స్తంభాలను ఏర్పాటు చేయించారు.

ఉపాధ్యాయులకు సన్మానం



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులను శుక్రవారం సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యాయులు వసుంధర, మంజులాదేవి, దొర్నజలను సహచర ఉపాధ్యాయ బృందం సన్మానించింది.

సంక్షేమమే ధ్యేయంగా పాలన


పంగూరులో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఏర్పేడు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని, దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు లబ్ధి చేకూరుస్తున్నారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం 5.45 గంటలకు నుంచి రాత్రి 9 గంటల వరకు మండలంలోని నచ్చనేరి పంచాయతీలోని నచ్చనేరి, దుర్గిపేరి, నాగంపల్లి, ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా పార్టీ నాయకులు క్రేన్ ద్వారా ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి పూలవర్షం కురిపించారు. గ్రామాల్లోని 310 కుటుంబాలను ఎమ్మెల్యే కలిశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆయా గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు, మురుగునీటి కాల్వల నిర్మాణాలు తదితర సమస్యల వినతులపై స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నుంచి పొందిన పథకాల లబ్ధిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నచ్చనేరి ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక నవరత్నాల పథకాలను అమలుచేస్తున్నారని, ఎన్నడూలేని విధంగా పథకాల అమలు గురించి క్యాలెండర్ విడుదల చేసి కుల, మత, వర్గ, రాజకీయాలక తీతంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇంకా ప్రజలకు ఏమైనా అవసరాలు ఉన్నాయో తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేలను ఇంటింటికీ పంపుతున్నారని తెలిపారు. ప్రజాసంక్షేమ పథకాలను సక్రమంగా అందించాలనే ఉద్దేశ్యంతో జగనన్న వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెడితే వారిని పార్టీ వ్యవహాలకు ఉపయోగించుకుంటున్నారని పచ్చనేతలు దుర్మార్గపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండడంతోనే గ్రామాల్లో ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతూ ఆదరిస్తున్నారని చెప్పారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమలయ్య, ఎంపీపీ గీత వైస్ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రా సిద్దయ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, సర్పంచ్ మునిరామయ్య, పార్టీ నాయకులు ధనుంజయులు రెడ్డి, దశరథరామిరెడ్డి, హరినాథరెడ్డి, హనుమంతురెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడికృత్తిక ఉత్సవాలకు అంకురార్పణ


శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక ఉత్సవాలకు శుక్రవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ పూజలు జరిగాయి. ఆలయంలోని చెంగల్వ రాయస్వామి సన్నిధి వద్ద పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో సాగర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి కొండ ఆలయంలో మంగళవారం ధ్వజారోహణ కార్యక్రమం జరగనుంది.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం


విరాళం అందజేస్తున్న ప్రేమచంద్ కుటుంబ సభ్యులు

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కుచెందిన ప్రేమ్‌చంద్ కుటుంబ సభ్యులు శుక్రవారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులును కలసి విరాళం అందజేశారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపి, స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. పండితులు ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

కళాశాల భవనం ఆధునీకరించాలని వినతి

సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలను ఆధునికీకరించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను ప్రిన్సిపాల్ సురేష్ బాబు కోరారు. శుక్రవారం సాయత్రం కళాశాల అధ్యాపకుల బృందం ఎమ్మెల్యేను కలసి వినతి పత్రం అందజేశారు. భవనం కప్పు పాడై పెచ్చులు ఊడుతున్నాయని తెలిపారు. మరమ్మతులకు రూ.30 లక్షలు అవుతుందని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే శ్రీసిటీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి మరమ్మతులకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కళాశాల అధ్యాపకులు సుధాకర్, రవిశంకర్, అరవింద్, బాషా తదితరులు పాల్గొన్నారు.

వేలూరుకు వెళ్లి పింఛన్ అందజేత


పింఛన్ అందిస్తున్న వలంటీరు వాసు

కేవీబీపురం: తమిళనాడు రాష్ట్రం వేలూరు సీఎంసీకి వెళ్లి చికిత్స పొందుతున్న లబ్ధిదారుడికి మండలంలోని కోటమంగాపురం సచివాలయ వలంటీర్ ఎస్.వాసు పింఛన్ అందజేశారు. కోటమంగాపురం గ్రామానికి చెందిన ఎం.పూంగయ్య(67) శస్త్రచికిత్స నిమిత్తం రాయవేలూరు సీఎంసీ ఆస్పత్రిలో వారం రోజుల కిందట చేరారు. విషయం తెలుసుకున్న వలంటీర్ శుక్రవారం నాడు వేలూరు వెళ్లి పూంగయ్యకు రూ.2,750 పింఛన్ మొత్తం అందజేశారు. అత్యవసర సమయంలో ఈడబ్బు ఉపయోగపడడంతో వలంటీర్‌కు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

కుర్చీల వితరణ

వరదయ్యపాళెం: తహసీల్దార్ కార్యాలయానికి స్థానిక సబ్‌స్టేషన్ లైన్‌మెన్ చెంగయ్య 10 కుర్చీలను వితరణగా అందజేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గౌరి శంకరరావును కలసి కుర్చీలను అందజేశారు.

నల్ల గంగమ్మకు శ్రావణ పూజలు


పూజల్లో పాల్గొన్న బియ్యపు పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: పట్టణంలోని తెట్టుకూడలి వద్ద వెలసిన ప్రముఖ శ్రీనల్ల గంగమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్థానిక మహిళలు ఆమెను ఘనంగా సన్మానించారు. భక్తులకు ఆమె ప్రసాదాలు వితరణ చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి సభ్యుడు జయశ్యామ్ రాయల్, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, నాయకులు పసల సురేష్, సాయి, ప్రసాద్, పత్తి మణి, పూల కృష్ణమూర్తి, కొట్టే శరవణ, రాజేష్, సురేష్, కుమార్, బలరాం, హైమావతి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ అల్లర్లు దురదృష్టకరం


రాచర్లలో శాంతియుత ర్యాలీ

వరదయ్యపాళెం: గత కొద్దిరోజులుగా మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లు దురదృష్టకరమని, వాటిని అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండలంలోని రాచర్ల లూతరన్ చర్చి ఫాదర్ అదృష్ట దీపక్ కోరారు. శుక్రవారం మణిపూర్ అల్లర్లపై రాచర్లలో శాంతియుత ర్యాలీ నిర్వహించి చర్చిలో ప్రార్థనలు చేపట్టారు. చర్చి చైర్మన్ జ్ఞానప్రకాష్, సభ్యులు విశ్వాస్ పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి


మాట్లాడుతున్న గవర్ల కృష్ణయ్య

కేవీబీపురం: గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో కేవీబీపురం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మూర్తి లత అధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు పోషణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి సంపూర్ణ పోషణ సేవలను మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో టేక్‌హోమ్ రేషన్ పంపిణీ కింద ఇంటి వద్దకే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేయనుందని తెలిపారు. దిగువ పుత్తూరు, పోలినాయుడుకండ్రిగ అంగన్‌వాడీల పరిస్థితి అధ్వానంగా తయారయినట్లు స్థానికులు సీడీపీవో దృష్టికి తీసుకొచ్చారు. సీడీపీవో స్పందిస్తూ తక్షణమే విచారించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎంపీడీవో రామచంద్ర, వైస్ ఎంపీపీలు శ్రీనివాస్‌యాదవ్, ఎంపీపీ మునిలక్ష్మి, నాయకులు నందకుమార్, ఢిల్లీబాబు, మూర్తి సుబ్బయ్య, అయ్యప్పరెడ్డి, అరుల్ పాల్గొన్నారు.

వైఎస్సార్ పోషణతో సంపూర్ణ ఆరోగ్యం


రేణిగుంటలో ర్యాలీ

రేణిగుంట: వైఎస్సార్ పోషణ పథకం కింద గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారం వారి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు దోహదం చేస్తుందని రేణిగుంట సర్పంచ్ నగేషం అన్నారు. శుక్రవారం రేణిగుంట బుగ్గవీధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ పోషణ టేక్ హోం కిట్లను గర్భిణులు, బాలింతలకు అందజేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద తల్లిపాల వారోత్సవాల అవగాహన ర్యాలీని ప్రారంభించారు. వైస్ ఎంపీపీ సుజాత, ఈవోపీఆర్‌డీ వెంకటరత్నమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హేమ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. అలాగే గురవరాజుపల్లిలో సర్పంచ్ దేవరపల్లి షైనా జీబీ, రహీం వైఎస్సార్ పోషణ కిట్లను పంపిణీ చేశారు. తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. వార్డు సభ్యులు రహంతుల్లా, సురేష్, విలేజ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాయి శైలజ పాల్గొన్నారు. వెదుళ్లచెరువులో సర్పంచ్ ఎల్.శోభ అధ్యక్షతన గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. వైఎస్సార్ పోషణ కిట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు గిరిరెడ్డి, ఉప సర్పంచ్ కేశవులు, అంగన్‌వాడీ టీచర్ పార్వతి పాల్గొన్నారు.

చేపల చెరువుపై రాజకీయం వద్దు

శ్రీకాళహస్తి: తొండమనాడు చేపల చెరువుపై రాజకీయం చేయడం మానాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డికి కోదండరామాపురం సర్పంచ్ కే.రామిరెడ్డి సూచించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తాతల తరం నుంచి తొండమనాడు చెరువులో చేపలు పట్టి జీవిస్తున్నామన్నారు. 1999లోనే నైపుణ్యత కలిగిన 25మంది సభ్యులతో సొసైటీగా ఏర్పడి చెరువులో చేపలు పట్టే అర్హత పొందామని తెలిపారు. 2014లో అప్పటి మంత్రి బొజ్జలగోపాలకృష్ణారెడ్డి రాజకీయంగా మా సొసైటీని నిర్వీర్యం చేయాలని చూశారన్నారు. పోలీసుల సాయంతో తమకు వ్యతిరేకంగా 34మందితో సొసైటీగా ఏర్పాటు చేశారని తెలిపారు. తాము కోర్టుకెళ్లి ఆ సొసైటీ చెల్లదంటూ ఉత్తర్వులు తెచ్చుకున్నామన్నారు. అయితే టీడీపీ వర్గీయులు ఏడాదిగా చేపలను పట్టనీయకుండా.. కాలయాపన చేయించారన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా సుధీర్‌రెడ్డి చేపల చెరువులో అవినీతి జరుగుతోందని, అందులో వాటాలు ఎమ్మెల్యేకు వెళుతున్నాయని ఆరోపించడం సమంజసం కాదన్నారు. ఎమ్మెల్యేపై అర్థరహిత ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు


కోమటి గుంటలో సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

సత్యవేడు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందజేస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం సాయంత్రం సత్యవేడు పంచాయతీలోని కోమటి గుంట, దళవాయి అగ్రహారంలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల, మత, వర్గ, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజాసమస్యలు పరిష్కరించామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పాలనపై చంద్రబాబు నాయుడు, ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నా ప్రజలు మాత్రం సంక్షేమ పాలనకు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. పనులు చేయడం వల్లే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రజల అభిమానంతో స్వాగతం పలుకుతున్నారన్నారు. చిన్నపాటి సమస్యలను తక్షణం పరిష్కరించాలని తహసీల్దార్ జరీనా బేగంను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎంపీపీ వి.ప్రతిమ, జెడ్పీటీసీ సభ్యురాలు పి.విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్‌రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ కె.చంద్రశేఖర్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు షీలా, వైఎస్సా ర్‌సీపీ నాయకులు రాబిన్, నాగరాజు, సి.సుగుణ, గోవిందస్వామి, శేఖర్, ఎంపీ రవి, కృష్ణయ్య పళణి, మాణిక్యం, సీఐ శివ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఇంటికే పోషకాహారం

సత్యవేడు: గర్భిణులు, బాలింతల ఇంటకే పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వంచర్యలు తీసుకుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో గర్భిణులకు పోషకాహార కిట్లును ఎమ్మెల్యే అందజేశారు. సీడీపీఓ దేవకుమారి మాట్లాడుతూ గతంలో అంగన్‌వాడీ కేంద్రల్లోనే భోజనం తయారు చేసి గర్భిణులు, బాలింతలకు అందించేవారన్నారు. ఎక్కువ మంది అంగన్‌వాడీ కేంద్రాలకు రావడంలేదని గుర్తించిన ప్రభుత్వం గర్భిణులు, బాలింతల ఇళ్లకే పోషకాహారం అందిస్తోందని తెలిపారు. టేక్‌హోమ్ రేషన్ ద్వారా అందిస్తున్న ఒక్కో పోషకాహార కిట్టు విలువ రూ.900 అని తెలిపారు. ఎంపీపీ వి.ప్రతిమ, జెడ్పీటీసీ సభ్యురాలు పి.విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కె. సుశీల్‌కుమార్‌రెడ్డి, మాస్టర్‌స్కూల్ చైర్మన్ కె.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి సొరకాయలస్వామి మహా గురుపూజ


విశేషాలంకరణలో స్వామివారు

నారాయణవనం: నారాయణవనంలో అవధూత శ్రీ సొరకాయలస్వామి జీవసమాధి 121వ మహా గురుపూజ ఆరాధనోత్సవాలు ఈనెల 20వ తేదీ ఉదయం ధ్వజారోహణంతో ప్రారంభం కానున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. పది రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో రోజూ ఉదయం 9 గంటలకు ప్రత్యేక అభిషేకాలు, మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఉభయదారులచే అన్నదానం, ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 21వ తేదీ ఉదయం సహస్ర కలశాలను స్థాపించి ప్రత్యేక హోమాలు, ఉభయదారులతో ములవర్లకు కలశ జలాలతో అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు ఉంటుందన్నారు. ఈనెల 30వ తేదీ ధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగుస్తాయని కమిటీ పేర్కొంది. కాగా శుక్రవారం ఆలయంలో స్వామివారికి విశేష పూజలు, అలంకరణలు జరిగాయి.

తల్లి పాలలో ఔషధ గుణాలు


ఏర్పేడు : కిట్లు అందుకున్న గర్భిణులు


బీఎన్‌కండ్రిగ : మాట్లాడుతున్న వెంకటేష్

బుచ్చినాయుడుకండ్రిగ: పుట్టిన శిశువుకు గంటలోపే తల్లిపాలు తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డకు తల్లి పాలే శ్రేష్టమని, తల్లి పాలలో ఔషధ గుణాలున్నాయని ఐసీడీఎస్ సూపర్‌వేజర్ చెంచులక్ష్మి తెలిపారు. శుక్రవారం మండలంలోని నీర్పాకోట అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్, ప్రజా ప్రగతి ట్రస్టు ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా బాలింతలు, గర్భిణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వేజర్ చెంచులక్ష్మి, సీహెచ్ఓ వెంకటేష్ మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను వివరించారు. ప్రజాప్రగతి ట్రస్టు మండల కో–ఆర్డినేటర్ సుబ్రమణ్యం, అంగన్‌వాడీ సిబ్బంది యమున, సుజాత, కవిత, రోజా, గీత, మునివేల్, అనూషా, ఓంకార్ పాల్గొన్నారు.

తల్లి పాలు ఎంతో శ్రేష్టం

ఏర్పేడు: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని రేణిగుంట ప్రాజెక్ట్ సీడీపీఓ కృష్ణమంజరి అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ, గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు అందివ్వాలని పేర్కొన్నారు. కాన్పులను ప్రభుత్వ ప్రసూతిలోనే చేసుకోవాలని సూచించారు. సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, ఎంపీడీఓ గిడ్డయ్య, ఎంఈఓ ప్రేమలత, అంగన్‌వాడీ సూపర్ వైజర్ రత్నమ్మ, ప్రజా ప్రగతి ట్రస్ట్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం

వరదయ్యపాళెం: చంటి బిడ్డలు తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని మోండలెజ్ బాల్ రక్షా భారత్ సూపర్‌వైజర్ కిరణ్‌కుమారి తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాల వద్ద గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అలాగే వరదయ్యపాళెం హరిజనవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి మహిళలకు అవగాహన కల్పించారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న ఈఈ మోహన్‌రావు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో 17 జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గూడూరు ఈఈ మోహన్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశపు హాల్‌లో గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, హౌసింగ్ సిబ్బందితో ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో హౌసింగ్ పథకంలో 947 ఇళ్లు మంజూరు కాగా, అందులో కాలనీల్లో 722 ఇళ్లకు భూమి పూజ చేశారని, 602 పూర్తి అయ్యాయని తెలిపారు. 120 ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయని, త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అదే విధంగా గ్రామాల్లోని వ్యక్తి గతంగా నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. వీరందరికి సిమెంట్‌తోపాటు బిల్లులను అందించినట్లు తెలిపారు. ఏఈ త్రివిక్రమ్‌రావు, ఏఈ సుబ్రమణ్యం, సిబ్బంది యుగంధర్, దయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

సత్యవేడు: గడపగడపకు మనప్రభుత్వం, జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించిన గ్రామాల్లో అందిన వినతుల మేరకు అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు, ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు. శుక్రవారం ఎంపీపీ వి.ప్రతిమ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి ఇంటిపట్టా, జగనన్న ఇళ్లు మంజూరు చేసేందుకు తహసీల్దార్ జరీనా బేగం, హౌసింగ్ డీఈ శ్రీనివాసరావు చొరవ చూపాలని తెలిపారు. రైతుల అభ్యున్నతే ధ్యేయంగా రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారి మురళి మాట్లాడుతూ మండల పరిధిలో 3830 మందికి రైతు భరోసా కింద రూ. 5.17 కోట్లు, సున్నావడ్డీ 284 మందికి రూ. 4.72 లక్షలు అందజేశామన్నారు. కొల్లడంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ సభ్యురాలు శెల్వి కోరారు. సత్యవేడులో జూనియర్ కళాశాల బాలికలకు హాస్టల్ వసతి కల్పించాలని వైస్‌ఎంపీపీ వెంకటత్నం కోరగా, చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కె.రవిని ఎమ్మెల్యే ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో 127 పనులకు 2.2కోట్లు మంజూరు కాగా 50 శాతం పనులు పూర్తి అయినట్లు ఏఈ ఎంఎం దేవి ప్రసాద్ తెలిపారు.

9,436 సర్టిఫికెట్ల పంపిణీ

తహసీల్దార్ జరీనా మాట్లాడుతూ జగనన్న సురక్షలో మండల పరిధిలో ఉచితంగా 9436 సర్టిఫికెట్లు పంపిణీ చేశామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన భూమిని కేటాయిస్తామన్నారు. దాసుకుప్పంలో ఇళ్లపై ఉన్న 33 కేవీ లైన్ మారుస్తామని తెలిపారు. రాచపాళెంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు జిల్లా అధికారులకు పంపగా ఎమ్మెల్యే మంజూరు చేయించారని తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ ఇరుగుళం హైస్కూల్‌ను జూనియర్ కళాశాలగా మార్చాలని ఎమ్మెల్యేను కోరారు. దాసుకుప్పం సర్పంచ్ రవి, రాచపాళెం సర్పంచ్ రూబెన్ ప్రశ్నలకు ప్రతిపాదనలు పంపామని త్వరలోనే పరిహారం అందుతుందని ఏడీ గోవిందరాజ భాస్కర్ తెలిపారు. వైస్ ఎంపీపీలు వెంకటరత్నం, సరోజని, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు మస్తాని, ఎంపీటీసీ సభ్యులు ధనలక్ష్మి, ఇంద్రాణి, సెల్వి, బాలయ్య, సర్పంచులు శిరీష, శేఖర్, బాలాజీ, సుజాత, పంచాయతీరాజ్ డీఈ మధుసూదన్‌రావు, ఏఈ వెంకటసుబ్బయ్య, ఎంఈఓ–2 ఉషా, ఉపాధి ఏపీఓ కృష్ణయ్య, ఏపీఎం స్వర్ణలత, సీడీపీఓ దేవకుమారి, ఇరిగేషన్ ఏఈ బాబు, ఈఓపీఆర్డీ మునిరవికుమార్ పాల్గొన్నారు.